వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

పల్లె దవాఖాన వద్ద డీఎంహెచ్ఓ, వైద్యులు, సిబ్బంది

ములుగురూరల్, నవంబర్11: ప్రభుత్వ దవాఖానలో పనిచేసే వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. సోమవారం ఆయన రాయిని గూడెం పీహెచ్‌సీ పరిధిలోని, మల్లంపల్లి, బండారుపల్లి పల్లె దవాఖానలను తనిఖీ చేసి జాతీయ కార్యక్రమాల అమలు తీరును అడిగి తెలుసుకొని 100 శాతం లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, రాయినిగూడెం వైద్యాధికారి ప్రసాద్, వైద్యులు ప్రేమ్ సింగ్, శ్రవణ్, సూపర్‌వైజర్ దేవేందర్, హెల్త్ అసిస్టెంట్ రాజయ్య, ఆరోగ్య కార్యకర్త సత్యనారాయణమ్మ, ఉషా, సావిత్రి, వసంత, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల తనిఖీలు

వాజేడు, నవంబర్ 11: మండలంలోని ధర్మవరం 11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఫీడర్ పరిధిలో వెంకటాపురం నూగూరు విద్యుత్‌శాఖ ఏడీఈ ఆకిటి స్వామిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటా తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో వాజేడు ఏఈ హర్షద్‌అహ్మద్, అసిస్టెంట్ లైన్‌మోన్ వంశీ తదితరులు పాలొన్నారు.

జోనల్‌స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం

క్రీడా జ్యోతి వెలిగిస్తున్న గురుకులాల ఉపాధ్యాయులు

ములుగురూరల్, నవంబర్11: సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో కాళేశ్వరం జోన్ క్రీడలు సోమవారం జాకారం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల ఆవరణలో ప్రారంభమయ్యాయి. 11 జిల్లాల గురుకులాలకు చెందిన విద్యార్థులు పరేడ్ నిర్వహించిన అనంతరం క్రీడా జ్యోతిని ఆయా గురుకులాల ప్రిన్సిపాళ్లు వెలిగించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారిణి చంద్రకళ హాజరై ప్రసంగించారు. ఈ క్రీడలు ఈ నెల 14వ తేదీ వరకు జరుగనున్నాయి. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ నల్లబెల్లి సాంబయ్య, డీసీవోలు భిక్షపతి, శ్రీనివాస్‌రావు, యాదగిరి, వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎంవీఐ వితరణ

ఎస్సై అశోక్‌కు సీసీ కెమెరాలను అందింస్తున్న రాజన్న తదితరులు

గణపురం, నవంబర్ 11: మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఎంవీఐగా పనిచేస్తున్న తాళ్ల పెల్లి రాజన్న రూ. 50 వేల విలువ గల సీసీ కెమెరాలను స్థానికులతో కలిసి ఎస్ఐ రేఖఅశోక్‌కు సోమవారం అందజేశారు. కార్యక్ర మంలో మోటపోతుల శివశంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సదానందం పాల్గొన్నారు.

లక్ష్మీ బరాజ్‌కు కొనసాగుతున్న వరద

మహాదేవపూర్, నవంబర్ 10: మండలంలోని అంబట్ పల్లిలోని లక్ష్మీ(మేడిగడ్డ) బరాజ్ కు వరద కొనసాగుతున్నది. సోమవారం 30,100 క్యూసెక్కుల ప్రవాహం రాగా, మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుత ప్రవాహం రివర్ బెడ్ నుంచి సముద్ర మట్టానికి 89.50 మీటర్ల ఎత్తులో ఉందని భారీ నీటిపారుదలశాఖ అధికా రులు తెలిపారు.

మారుమూల గ్రామాలకు టెలికం సేవలు

టెలి కమ్యూనికేషన్ జాయింట్ కంట్రోలర్ సీఎం సంపర్

సమీక్షలో మాట్లాడుతున్న సీఎం సంపర్

భూపాలపల్లి రూరల్, నవంబరు 11: మారుమూల గ్రామాలకు సైతం టెలికం సేవలు అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు టెలి కమ్యూనికేషన్ జాయింట్ కంట్రోలర్ సీఎం సంపర్ తెలిపారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో టెలి కమ్యూనికేషన్ సేవలపై బీఎస్ఎన్ ఎల్, టీ ఫైబర్, ఎయిర్ టెల్, జియో సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారత్ నెట్ అమలు, వినియోగదారుల ఫీడ్ బ్యాక్ ను పరిగణనలోకి తీసుకుని విస్తరణకు అవసరమైన చర్యలను చేపడతామన్నారు. అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 189 గ్రామపంచాయతీల్లో టీ ఫైబర్ సేవలు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన వాటికి అటవీ అనుమతులు రావాల్సి ఉందన్నారు. సమావేశంలో సీపీవో బాబూరావు, అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, the undersigned **MANORANJAN POLALA, S/o. POLALA THIRUPATHI REDDY,** R/o. H.No. 1-7-1229, Advocates Colony, Road No. 3, Hanamkonda, Hanumakonda District - 506001, TG, India, have changed my name to **POLALA MANORANJAN REDDY** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

★I, **MADI SRILATHA W/o MADIREDDY RAMCHANDRA REDDY** (Old Name) R/o. H.No. 1-9-735/2, Postal Colony, Subedari, Hanamkonda, Hanumakonda Dist. TG, India, I have changed my name from **MADI SRILATHA** to **EDUNOORI JYOTHI.**
NTW-000

CHANGE OF NAME

★I, the undersigned **SRUJANA POLALA, W/o. POLALA MANORANJAN,** R/o. H.No. 1-7-1229, Advocates Colony, Road No. 3, Hanamkonda, Hanumakonda District - 506001, TG, India, have changed my name to **POLALA SRUJANA REDDY** and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధంగా ఉండాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 11: జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వీలైనంత త్వరగా ప్రారంభించి కొనుగోలుకు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై రెవె న్యూ, పౌర సరఫరాలు, సహకార శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని సూచించేలా విడివిడిగా కేంద్రాల ఏర్పాటుతో పాటు గుర్తించడానికి వీలుగా బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. ట్యాబ్‌ల్లో వివరాలు నమోదు చేయాలని డీఎంను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడీ క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు ఉండేలా చూడాలని మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు. అన్ని సెంటర్లను యాప్‌లో వెంటనే రిజిస్టర్ చేయాలని, ధాన్యం వచ్చిన సెంటర్లలో ఏఈవోతో టోకెన్ తీసుకొని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాల ని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాములు, జిల్లా సహకార అధికారి వాలియానా యక్, ఆర్డీవో మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ప్రజావాణిలో వచ్చిన వినతుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన ప్రజలు సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు పంపించామని తెలిపారు. మొత్తం 57 అర్జీలు వచ్చినట్లు తెలియజేశారు. వీటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీవో మంగీలాల్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మంగపేట నవంబర్11: మండల కేంద్రంలో ఈనెల 9న గడ్డిమందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ బత్తుల ఇందిర(48) చికిత్స పొందుతూ మృతి చెందింది. స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి తెలిపిన వివరాల ప్రకారం.. మంగపేటకు చెందిన ఓ వ్యక్తికి ఇందిర అప్పు ఇవ్వగా, అతడు ఇటీవల మృతి చెందాడు. ఆ వ్యక్తి కుటంబసభ్యులను అడగగా మేమే ఇబ్బందుల్లో ఉన్నామని, తర్వాత ఇస్తామని తెలిపారు. దీంతో తన డబ్బులు వస్తాయో లేదోనని మనస్తాపంతో ఇందిర ఈ నెల 9న గడ్డిమందు తాగింది. ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకులకు గాయాలు

వెంకటాపురం(నూగూరు), నవంబర్11: రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు గాయా లైన ఘటన నూగూరు గ్రామ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వాజేడు మండలం కడెకల్ గ్రామానికి చెందిన శరత్, కే కొండాపురం గ్రామానికి చెందిన లోకేశ్, రామాంజపురం గ్రామానికి చెందిన సిద్ధు ద్విచక్ర వాహనంపై వెంక టాపురం నుంచి వాజేడు వైపు వెళ్తున్నారు. నూగూరు గ్రామ సమీపంలోని మూల మలుపు వద్ద బైక్ వేగాన్ని అదుపు చేయక లేక పల్టీకొట్టింది. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, ములుగు జిల్లా కేంద్రానికి తరలించారు.

ఐదుగురు వ్యక్తుల బైండోవర్

మహదేవపూర్, నవంబర్ 11: మండలంలో కుదురుపల్లి వాగు వద్ద క్షుద్ర పూజలు చేయిస్తున్న ఐదుగురిని పోలీసులు సోమవారం తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ ఎదుట బైండోవర్ చేశారు. ఇలాంటి పూజలను నమ్మవద్దని ఎస్సై కే పవన్ కుమార్ తెలిపారు. పూజ చేసిన వ్యక్తి పరారీలో ఉన్నాడని, అతడి కోసం గాలిస్తున్నామని వెల్లడించారు.

న్యూసెన్స్ కేసులో ఒకరికి జైలు

టేకుమట్ల, నవంబర్11: తాగి బైక్ నడపడంతో పాటు న్యూసెన్స్ చేసిన కేసులో మండలంలోని రామకృష్ణాపూర్(టీ) గ్రామానికి చెందిన బీ రాజుకు జిల్లా కోర్టు రెండు రోజుల జైలుశిక్షతో పాటు రూ. 1000 జరిమానా విధించినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు రాజును సోమవారం జైలుకు తరలించినట్లు ఆయన తెలిపారు.

ఇటుక బట్టీల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

గణపురం, నవంబర్ 11: గణపురం మండలంలోని పలు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ గణపురం మండల నాయకుడు కుర్రి స్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ సత్యనారాయణ స్వామికి వినతి పత్రం అందజేశారు.

'కలెక్టర్‌పై దాడి సరికాదు'

ములుగురూరల్, నవంబర్11: వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి చేయడం సరికాదని, జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీజీఏ) జిల్లా అధ్యక్షుడు ఎం సంపత్‌రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఐఏఎస్ అధికారి ప్రతీక్‌జైన్‌పై జరిగిన దాడి హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. ప్రభు త్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ప్రజాస్వామ్య బద్ధంగా పరిష్కరించుకోవాలి కాని దాడి చేయడం సరి కాదని పేర్కొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

మృతుడి కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం

గోవిందరావుపేట, నవంబర్11: మండలంలోని పస్రా గ్రామానికి చెందిన కాగితోజు రాజ్‌కుమార్ మృతి చెందగా, అతని కుటుంబాన్ని స్నేహితులు సోమ మల్లారెడ్డి, పొదిళ్ళ చిట్టిబాబు తదితరులు సోమవారం పరామర్శించి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సంద ర్భంగా రాజ్‌కుమార్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవీందర్‌రెడ్డి, మురళీ, పురుషోత్తంరెడ్డి, వెంకటరమణారెడ్డి, అశోక్, రమేశ్‌బాబు, కృష్ణ తదితరులు ఉన్నారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సంపూర్ణత అభియాన్

- అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న మంత్రి బండి సంజయ్

ములుగు రూరల్/భూపాలపల్లి రూరల్/మహాముత్తారం/వెంకటాపూర్, నవంబర్11: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం నీతి అయోగ్ ఆధ్వర్యంలో సంపూర్ణ అభియా న్ కార్యక్రమాన్ని చేపట్టిందని, పేదల అభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం ములుగు, భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్‌లలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా 112 జిల్లాలను ప్రామాణికంగా తీసుకొని అమలు చేస్తున్నామని, అందులో భాగంగా ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలాన్ని ఎంచుకున్నామన్నారు. పారా మీటర్స్‌పై అధికారులు క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టించాలని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఆస్పిరేషన్ పారామీటర్లు 95 శాతం పైగా నమోదు చేస్తున్నారని అభినందించారు. చెల్పూర్‌లో మిల్లెట్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. గిరి వికాసం కింద 186 సర్వీసులు మంజూరు చేశామని, మరో 136 మంజూరుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. సోమవారం మహాముత్తారం మండలం, ఎంపీడీవో కార్యాలయంలో యాస్పిరేషన్ పారా మీటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యా, వైద్య, వ్యవసాయ, ఉద్యాన శాఖలు ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను పరిశీలించారు. సంక్షేమ ఫలాలను చిట్టచివరి ఇంటి వరకు చేర్చాల్సిన బాధ్యత మనందరంపై ఉందని ఆయన పేర్కొన్నారు. వెంకటాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామ పరిధిలోని నందిపహాడ్ గొత్తికోయ గూడెం లోని ఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేసిన తాగునీటి కోసం బోర్‌వెల్, వాటర్ ట్యాంక్, కమ్యూ నిటీ టాయిలెట్స్, కమ్యూనిటీ షెడ్‌లను కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పరిశీలించారు. చిన్న పిల్లలకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం, విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్లు టీఎస్ దివాకర, రాహుల్‌శర్మ, మంత్రి పీఎస్ వంశీ, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్, ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా, అదనపు ఎస్పీ సదానందం పాల్గొన్నారు.

కొండాయి జంపన్నవాగుపై బ్రిడ్జి నిర్మించాలి

ఏటూరునాగారం : కొండాయి సమీపంలోని జంపన్న వాగుపై బ్రిడ్జి నిర్మించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అలాగే, మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని, షాపల్లి సమీపంలోని గుట్టపై రాజన్న గుడికి నిధులు కేటాయించాలని బీజేపీ నాయకులు కోరారు.

ఐటీడీఏ గిరిజన దర్బార్‌లో వినతులు

వినతులు స్వీకరిస్తున్న ఏపీవో భీంరావు

ఏటూరునాగారం, నవంబర్ 11: ఐటీడీఏలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహించారు. ఏపీవో భీం రావు వినతిపత్రాలను స్వీకరించారు. గుండె ఆపరేషన్ అయిందని తనకు ఆర్థిక సాయం అందించాలని మంగపేట మండలం బ్రాహ్మణపల్లి చెందిన కే చరణ్ వినతిపత్రం సమర్పించారు. వాడగూడెం సతీశ్ పామాయిల్ మొక్కలు, గిరి వికాస్ కింద అటవీహక్కుల భూమిలో బోరు మంజూరు చేయాలని కోరారు. మామిడిగూడెంకు చెందిన జెజ్జిరి వెంకటమ్మ గిరివికాస్ కింద బోరు మంజూరు చేయాలన్నారు. చుంచుపల్లి గ్రామానికి చెందిన కుర్సం స్వప్న పాఠశాలలో పని కల్పించాలని, ఆకులవారిఘనపూర్‌కు చెందిన బత్తుల సమ్మక్క తనకు ఉపాధి కల్పించాలని కోరారు. ఏటూరునాగారంలోని క్రాస్ రోడ్డు ప్రాంతంలో లైట్లు ఏర్పాటు చేయాలని తుడుందెబ్బ నాయకుడు పులిసె బాలకృష్ణ కోరారు. కన్నాయిగూడెం మండలం సర్వాయిలో సారలమ్మ గుడికి రంగులు వేయాలని, తాగునీటి వసతి కల్పించి త్రీ ఫేస్ కరెంటు అందించాలని, బుట్టాయిగూడెం నుంచి సర్వాయి వరకు గల రోడ్డు మరమ్మతు చేయాలని తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు పొడెం శోభన్ కోరారు. ఆకులవారి ఘనపూర్‌కు చెందిన బండ రమాదేవి, నగావత్ లక్ష్మీలు హెచ్ఎన్‌టీసీ గార్డెన్‌లో పని ఇప్పించాలని కోరారు. డీడీ పోచం, డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతి కుమార్, ఎస్‌వో సురేశ్‌బాబు, ఐటీఏ ప్రిన్సిపాల్ జగన్‌మోహన్ రెడ్డి, లీగల్ సెల్ లైజన్ ఆఫీసర్ కిరణ్ కృష్ణారావు, ఏఈ ప్రభాకర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల ప్రారంభం

రేగొండ, నవంబరు 11: పీఏసీఎస్ ఆధ్వర్యంలో రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లె, గోరికొత్తపల్లి మండలంలోని చెన్నాపురం, దామరంచపల్లె గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు సోమవారం ప్రారంభించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, నాయకులు పున్నం రవి, మ్యాకల భిక్షపతి, మైస భిక్షపతి, మల్లారెడ్డి, తోట రఘు, బండారి దేవేందర్ ఉన్నారు.

వాటర్ ట్యాంక్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

గణపురం : మండలంలోని బుద్దారం గ్రామంలో డీఎంఎఫ్టీ నిధులతో సుమారు రూ.73 లక్షలతో రెండు వాటర్‌ట్యాంక్‌ల నిర్మాణ పనులకు సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మొగుళ్ళపల్లి, నవంబర్ 11:మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన గాదం సతీష్ రోడ్డు ప్రమాదంలో చనిపోగా, బాధిత కుటుంబాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్య, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేశ్ పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా జయంతి

పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్

ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, నవంబర్ 11: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా బీసీ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం భారత రత్న అవార్డు గ్రహీత, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించా రు. కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథులుగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా దేశ ప్రజలకు ఆజాద్ ఎనలేని సేవలు అందించారన్నారు. ఆయ న చేసిన సేవలకు గుర్తింపుగా ఏటా నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయ వేత్తగా అనేక సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, అధికారులు, మైనార్టీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీ బాలికల గురుకులంలో..

ములుగురూరల్: మౌలానా అబుల్ కలాం జయంతిని దేవగిరిపట్నం గ్రామంలోని మైనార్టీ బాలిక గురుకుల పాఠశాలలో సోమవారం నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీలత సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

మహాదేవపూర్: మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అస్రార్ ఖురే షి ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్షాద్ బేగ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఎజాస్, ఇంతియాజ్ బేగ్, హబీబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాగం సంతోష్, చక్రధర్, మేరాజ్ సాంబయ్య, హరీశ్ పాల్గొన్నారు.

పీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీలు

సమస్యలపై ఐటీడీఏ ముట్టడి

ఏటూరునాగారం, నవంబర్ 11: షెడ్యూల్డ్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించా లని, ఐదో షెడ్యూల్డ్ ప్రాంతాన్ని రక్షించాలని, ఐటీడీఏను ప్రక్షాళన చేయాలని కోరుతూ ఆదివాసీ నవ నిర్మాణ సేన డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహ మూర్తి మాట్లాడుతూ ఎల్‌టీఆర్ కేసులు నమోదు చేయాలన్నారు. వలస గిరిజనేతరుల కార ణంగా షెడ్యూల్డ్ ప్రాంతం అన్యాక్రాంతం అవుతుందన్నారు. శంకరాజుపల్లిలో ఆదివాసీల గుడిసెలను కూల్చివేసిన అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐటీడీఏ పీవో చిత్రమిశ్రాకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మహేశ్, మోడం నాగరాజు, నీలాద్రి, సమంత, అనిత, ఆదివాసీలు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ఫలితాలు విడుదల: డీఈవో

భూపాలపల్లి రూరల్, నవంబర్ 11: తెలంగాణ ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ (టాస్) సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షల ఫలితాలను విడుదలయ్యాయని, www.telanganaopenschool.org వెబ్‌సైట్లో అందుబాటులో ఉన్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేంద ర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్, ఫొటోకాపీల సరఫరాకు నిర్ణీత రుసుంను వెబ్‌సైట్, మీ–సేవ ద్వారా నిర్ణీత తేదీల్లో చెల్లించవచ్చని పేర్కొన్నారు.

ఆర్సీవో కార్యాలయం ప్రారంభం

ములుగురూరల్, నవంబర్11: ములుగు జిల్లాకు నూతనంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో కేటాయించిన ఆర్సీవో కార్యాలయాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో ఆర్సీవో హరిసింగ్ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డి. శ్రీనివా స్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజునాయక్, గురుకులాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

'కాంగ్రెస్ పాలన మాకొద్దు'

సమావేశంలో మాట్లాడుతున్న సాయి

వెంకటాపురం(నూగూరు), నవంబర్11: ఆదివాసీ సమాజానికి న్యాయం చేయలేకపోతున్న కాంగ్రెస్ పాలన మాకొద్దని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ గిరిజనేతరులైన గౌడ కులస్తులు ఎస్టీలుగా గుర్తించమని అడగడం రాజ్యా